## ఆత్మకూరు ఘోర దురంతం

# ఇదీ ప్రొహిబిషన్!

## త్రాగి, మతితప్పి నిర్హేతుకంగా నిండుప్రాణాన్ని నిలువునాతీశాడు!

ప్రొహిబిషన్ ఎంతగా విఫలమై పోయిందో, గత 28 తేది సాయంత్రం ఆత్మకూరులో నిర్హేతుకంగా జరిగిన ఒక దారుణహత్యే ప్రత్యక్ష నిదర్శనం. ప్రొహిబిషన్‌వల్ల త్రాగుడు, కావుడుసారాయి విచ్చలవిడి అయిపోయ్యాయి. దీనివల్ల నేరాలూ అత్యధికమైపోయాయి. అయినా మన కాంగ్రెస్‌నాయకులుమాత్రం దాన్ని పట్టుకొని వ్రేలాడాలంటారు; గాంధీజీ మీద తమకున్న భక్తి ప్రపత్తులనంతా ఈ ద్వారా చాటుకోవాలంటారు! పరువు ప్రతిష్ఠ లుంటే, సిగ్గు యెగ్గులుంటే, ఆకాశంలో విహారం చేయకుండా భూమిమీద నడిచే ట్లుంటే ఈ ప్రొహిబిషన్‌ను తక్షణం రద్దు చేసి అవినీతికి, చట్టధిక్కార ప్రవృత్తికి, నేరాలకు ఆస్కారం లేకుండా చేయడం మర్యాదగా వుంటుంది. ప్రొహిబిషన్ అమల్లో వున్నదనుకుంటూ కల్లుకానల గుండా, సారాయి దుకాణాలగుండా, స్పిరిట్‌షాపులగుండా, త్రాగుబోతుల గుండా నడవడం నిజంగా అసనిత్యం జుగుప్సాకరంగా, బాధాకరంగా వుంటున్నది. అందువల్లే ప్రొహిబిషన్‌నుగూర్చి ఇంతగట్టిగా మాట్లాడవలసివస్తున్నది.

ఇక ఆత్మకూరు విషాద సంఘటన చూడండి:

28 తేది సాయంత్రం బద్వేలి మస్తాన్ షరీఫ్ బద్దేల్ అనే 26 ఏళ్ల ముస్లిం యువకుడు తప్పత్రాగి వరికాల వెంకట సుబ్బయ్య అనే 40 ఏళ్ళ వయస్కుని కత్తితో మూడుపోట్లు పొడిచాడు. హాస్పిటల్‌లో చేర్పబడిన వెంకటసుబ్బయ్య ఆరాత్రి 8 గంటలకు హరీ అన్నాడు. పాపం వెంకటసుబ్బయ్య పసిరికపామంటి అమాయకుడు. ఏ కారణమూ లేకుండా, ఏ దోషమూ లేకుండా ఒక త్రాగుబోతు పొట్ట తెలియని తనానికి బలియైపోయ్యాడు.

మస్తాన్‌ను చుట్టుపక్కలవారు పట్టుకొని చెట్టుకు కట్టేసిపెట్టి పోలీస్‌కు అప్పగించారట. రిమాండులోవుండిన మస్తాన్‌ను ఏమిటీ ఘోరమని అడుగగా త్రాగిన నిషాలో తనకేమీ తెలియదన్నాడట. ఈ మస్తాన్ ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి త్రాగి కత్తితో వీరవిహారం చేస్తుంటే వారించినవారు లేరట. అప్పుడే అతని త్రైవ దింపివుంటే ఆ మామకుడైన వెంకట సుబ్బయ్య ప్రాణాలు హరించబడివుండేవి కావు!

—ఒ. వి.

### వింజమూరులో పాతాళగంగ

ప్రయత్నమనేది వుంటే పాతాళగంగ ప్రసన్నంకాని పోతేలేదేమోననిపిస్తుంది—

వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టరుగారు టిప్ డ్రిల్లింగు యంత్రం ఒకటి తెప్పించి అనుపోటలు కాపాడడానికి వింజమూరుకు పంపారు. ఇది గంటకు 5, 6 అడుగుల లోతున రెండు అంగుళముల వ్యాసంగల రంధ్రం వేస్తుందట. ప్రథమంలో చెన్నకేశవులస్వామివారి తోటలోని బావిలో వేశారు. 30 అడుగుల లోతు బావిలోఅడుగునుండి 20 అడుగుల రంధ్రంవేయగా అమిత ఒత్తిడితో బావిపైన 5 అడుగుల ఎత్తుకు నీరు చిమ్మింది. ప్రక్కనే రెండు మూడుబోట్లకూడా విజయవంతమైంది.

ఈ యంత్రం రాళి చట్టులో బాగ పనిచేస్తుంది.

## పల్లెలు

### కలెక్టరు కార్యక్రమం

డిసెంబరు 6 తేది దర్శి, దొనకొండ, పొదిలి— క్షామనివారణ కార్యక్రమాల తనిఖీ; 7 తేది పొదిలి, కనిగిరి; 8 తేది ఉదయగిరి, నెల్లూరు చేరిక; 9, 10 నెల్లూరు— జి. వ. స్థాయి సంఘాల సమావేశం, కుటుంబనియంత్రణ సమీక్షాసంఘ సమావేశం; 11 తేది కోవూరుకుపోయి తిరిగివస్తారు; 12, 13, 14, 15, 16 నెల్లూరు— బోర్డు మెంబరు ఇన్‌స్పెక్షన్లు; 17 బుచ్చి, ఆత్మకూరు; 18 ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు; 19 రాపూరు, గూడూరు, నెల్లూరు; 20 తేది నెల్లూరు—

—తరువ 12 వ పేజీలో

## ఐ. ఆర్. 8 అన్నలు!

అత్యధిక దిగుబడికి ఐ. ఆర్. 8 కు మించిన వరిరకం లేదనుకున్నాము. అనుకోవడమేమిటి, ఈనాటివరకు అంతేగదా. కాని ఇప్పుడు ఐ. ఆర్. 8 ను తలదన్నే రకాలు రెండువచ్చాయి. ఈ రెండురకాలు ఐ. ఆర్. 8 కంటే 10 శాతం అధికపంట నిస్తాయట.

వీటిపేరు ఐ. ఇ. టి. 7 2 3, సి. ఆర్. 28–25. వీటిని అన్నిరాష్ట్రాలలో సాగుజేసి పరిశీలించి చూచారట. అద్భుతమైన ఫలితాల నిచ్చాయట. 1969 కి దేశమంతటికీ వీటి విత్తనాన్ని విడుదల చేయాలని ప్రయత్నిస్తున్నారు.

వీటిలో సి. ఆర్. 28–25 రకం బియ్యం నాణ్యమైనవట. తైచుంగ్‌కంటేముందు పండుతుందట. దీన్ని ఆంధ్రలో 'రబి' సీజన్‌లో, అంటే ఎడకారుకు వేసుకోవచ్చునట. కొత్తకొత్త రకాలొస్తూ రైతులలో వేలంవెర్రిని పెంచివేస్తున్నాయి; భూదాహాన్ని ఎక్కువజేస్తున్నాయి!




దాంపత్య సుఖాన్ని యధేచ్ఛగా పొందండి...ఇష్టం లేని గర్భధారణ లేకుండా చూడండి. ఇప్పుడు పురుషులందరూ అవలంబించదగిన, సురక్షితమైన, సంతృప్తికరమైన గర్భ నిరోధక పద్ధతి: నిరోధ్.

కుటుంబ నియంత్రణకు

నిరోధ్

15 పైసలకు 3, 5 పైసలకు 1

(ప్రభుత్వ సబ్సిడీ ద్వారా ధర తక్కువ)

ప్రస్తుతం కొన్ని జిల్లాలలో మాత్రమే లభ్యమవుతున్నది

రాబోయే 20 ఏళ్ళలో దాదరదేశ జనాభా 60 కోట్లనుండి 100 కోట్లు అవుతుంది. అవ్వుడు... ఇండ్లు, విద్య, వైద్యమువంటి ప్రాథమిక వసతులు... తిండి బట్టవంటి ప్రాథమిక వస్తువుల సరఫరాలు కావలసినంతగా లభించవు. పిల్లలు...మీ పిల్లలు...దారిద్ర్యాలని వసతులతో బాధపడాలి.

ఇప్పుడే అవలంబించండి.

జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది. దానిని వినియోగించండి. 'నిరోధ్' వాడండి.

davp 68/246

